

The Himalayan Odyssey, Royal Enfield's bike expedition to the peaks

PHOTOS: ROYAL ENFIELD

A thumping hit

At 125, Royal Enfield, the Indian-owned motorcycle brand, is a global favourite

SHINE JACOB
Chennai, 25 August

Invented by the British, mastered by the Indians. This is a phrase often associated with cricket — a game that originated in Britain but was later transformed into a religion in India.

There is something that resonates with the same sentiment in the automobile sector — Royal Enfield, the iconic motorcycle. It was born in 1901 in Britain, found a home in Chennai (erstwhile Madras) around 70 years back, and is now a torchbearer of 'Made in India' globally. The 'thump' of a Royal Enfield, with its deep, slow, rhythmic beat from the exhaust, has now become an emotion for many Indians.

As the brand completes 125 years this year, its journey has seen several ups and downs in India too, including a possible shutdown in the early 2000s.

The Eicher Group bought a 26 per cent stake in Enfield India in February 1990, and acquired it in 1993, renaming it Royal Enfield. In fact, it was almost on the verge of a shutdown in the early 2000s due to poor quality, oil leaks, and fierce Japanese competition. Many credit the leadership of Siddhartha Lal for its later revival. That involved cutting non-core losses, fixing mechanical flaws, and modernising engines while retaining the vintage appeal. He is credited with launching the reliable Classic 350, and creating a cult around the brand, widely seen as Royal Enfield's turnaround man since taking charge as managing director in 2006-07.

"When Royal Enfield turned 100, we were struggling for survival. Twenty-five years later, we are the oldest motorcycle manufacturer in continuous production — and at our all-time peak. That did not happen by chasing every trend. It happened by staying close to riders, making clear choices, and following our own path even when it looked unfashionable. Today, Royal Enfield is the number one mid-size motorcycle brand in the world," Lal, who is now the Executive Chairman of Eicher Motors Ltd, said in his message to shareholders.

Amid all the success highlights, there is an even more exciting side-story — the creation of a global brand, transforming Royal Enfield as the number one mid-size (350cc-650cc) motorcycle in the world.

In August 2015, Lal raised many eyebrows when he decided to relocate from Delhi to London to oversee the bike's global expansion. He had already taken sales from around 28,361 units to 302,592 between 2004 and 2014. Lal's move was also an attempt to understand international market nuances, and stay close to the brand's technical and research and development centre in Leicestershire.

He wanted to change the approach by shifting base to markets dominated by Harley-Davidson and Triumph.

Looking back from 2026, the gamble appears to have paid off. Export volumes zoomed from around 6,221 units in FY15 to 120,634 units in FY26, an 18-fold rise. More importantly, sales grew three-fold to scale a new peak of 1.23 million during the same period, clocking in only one year what the brand sold in its entire first century of existence.

Now, Royal Enfield commands a dominant market share of over 87 per cent in mid-size bikes in India, while already having a 9 per cent share of the global mid-size segment. The overseas basket is much wider than the industry expected a decade back, touching 1,212 stores in over 80 countries, and having seven completely knocked down (CKD) manufacturing facilities in Bangladesh, Nepal, Brazil, Thailand, Argentina and Colombia.

Though it enjoys the top slot in South Asia, and is number two in Brazil, Argentina, the UK, Australia, Thailand and Korea in the mid-size category, many see Brazil as the real success story. The company sold more than 35,000 motorcycles in the south American country in FY26, registering a growth of around 71 per cent year-on-year (Y-o-Y) over the previous fiscal.

Royal Enfield's retail volume in the Brazilian market has tripled over three years. According to Balakrishnan Govindarajan, managing director of Eicher Motors and chief executive officer (CEO) of Royal Enfield, every fourth motorcycle the company ships is targeted at Brazil.

"For the first time since 1955 — when India became our home — we are adding a new home market: Brazil. It is already our second-largest market, and we are committing to go deep: In our brand, our teams, local manufacturing and our network," Lal said. To back this success, it has doubled its dealership network in Brazil to 55 stores over the past two years, and a wholly-owned assembly facility will be operational in 2027.

The motorcycle maker is also reportedly considering manufacturing in Indonesia, to tap one of Asia's largest two-wheeler markets.

Govindarajan said the growth in global markets was supported by a diverse portfolio of motorcycles, including the Super Meteor 650, Himalayan 450, Hunter 350, Classic 350 and the Meteor 350. "Few brands have remained relevant, loved, and aspirational for as long as we have. I believe the reason for that is simple. Across generations and geographies, we have stayed true to the philosophy that defines us — pure motorcycling," Govindarajan said.

(*Top*) Royal Enfield's manufacturing facility at Vallam Vadagal near Chennai; (*above*) workers putting the bike together

Going global

Royal Enfield exports (number of units)



Note: The chart shows the overseas expansion of the brand since Siddhartha Lal, the current executive chairman of Eicher Motors, started overseeing it in 2015 Source: Eicher Motors Ltd

"FEW BRANDS HAVE REMAINED RELEVANT, LOVED, AND ASPIRATIONAL FOR AS LONG AS WE HAVE. I BELIEVE THE REASON FOR THAT IS SIMPLE. ACROSS GENERATIONS AND GEOGRAPHIES, WE HAVE STAYED TRUE TO THE PHILOSOPHY THAT DEFINES US — PURE MOTORCYCLING"

Balakrishnan Govindarajan
MD, Eicher Motors, and CEO, Royal Enfield

పీఆర్ వనమహోత్సవం 85 శాతం పూర్తి

ప్రతి గ్రామంలో 60 మంది ఉపాధి కూలీలకు పని : పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో వనమహోత్సవాన్ని (మొక్కలు నాటే కార్యక్రమం) 85 శాతం పూర్తి చేశామని ఆ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి జిల్లా సీఈఓలు, డీఆర్డీఓలు, డీపీఓలు, అదనపు డీఆర్డీఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 6.18 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు 5.32 కోట్లకు పైగా మొక్కలు నాటినట్టు చెప్పారు. మిగిలిన లక్ష్యాన్ని వర్షాలు అనుకూలంగా ఉన్న ప్రస్తుత సమయంలోనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వాగులు, వంకలు, రహదారులకు ఇరువైపులా, చెరువుల పరిసరాలు, శ్మశాన వాటికలు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు తదితర ప్రాంతాలను వినియోగించుకుని మిగిలిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు, యువతను భాగస్వాములను చేసి వన మహోత్సవాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, ఇతర క్షేత్రస్థాయి సిబ్బందికి కూలీల సమీకరణ బాధ్యతలను అప్పగించాలని అన్నారు. కూలీల హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆదివాసీ, గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో చెక్‌డ్యాంలు, ఫార్మ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, ఇతర నీటి సంరక్షణ పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. వనమహోత్సవంలో నాటిన మొక్కల సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సూచించారు. వర్షాలు లేని రోజుల్లో క్రమం తప్పకుండా నీరు అందించాలని, ప్రతి మొక్క చుట్టూ నీరు నిలిచేలా గుంతలు, ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలన్నారు. చనిపోయిన మొక్కల స్థానంలో వెంటనే ప్రత్యామ్నాయ మొక్కలు నాటి 100 శాతం మనుగడ సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మొక్కలు నాటిన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.

చేయూత పింఛన్లపై సమగ్ర పరిశీలన

చేయూత పింఛన్లు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. సెప్టెంబర్ నుంచి కొత్త పింఛన్ల ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి అర్హతను నిర్ధారించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్‌లను కుట్టే అవకాశం మహిళా సంఘాలకు లభించిందని, ఈ అవకాశాన్ని మహిళా సంఘాలు ఆర్థిక సాధికారతకు మరింత బలం చేకూర్చే విధంగా వినియోగించుకోవాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆరుగురు నకిలీ వైద్యుల అరెస్ట్

- అర్హతలు లేకున్నా డాక్టర్లుగా చెలామణి
- భారీగా మందులు, పరికరాలు స్వాధీనం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎలాంటి అర్హత లేకపోయినా డాక్టర్లుగా చెలామణి అవుతూ, అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆరుగురు నకిలీ వైద్యులను హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వారి నుంచి భారీగా నకిలీ, గడువు ముగిసిన మందులు, వైద్యానికి సంబంధించిన పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ డీసీపీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపిన ప్రకారం.. మధురానగర్‌కు చెందిన డి. రామశేఖర్ రెడ్డి ఆయన భార్య నాగజ్యోతి పేరుపై(డి-ఫార్మసీ) 'శ్రీ ఆక్యూ ఫస్ట్ ఎయిడ్ సెంటర్'ను నడిపిస్తూ వైద్యం చేస్తున్నారు. ఆ సెంటర్‌పై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి ఇద్దరిని అరెస్టు చేశారు. వారిని విచారించడంతో వైద్యులుగా చెలామణి అవుతున్నారని తేలింది. వారిచ్చిన సమాచారం మేరకు డిప్లొమా ఇన్ అనస్థీషియా టెక్నీషియన్ పూర్తిచేసి వైద్యం చేస్తున్న రాగం సుధాకర్‌ను, నర్సుగా పనిచేసిన మిరుదొడ్డి భారతి, కాటిక మహేష్ రావును అరెస్టు చేశారు. రోజుకు 40-50 మంది రోగులను పరీక్షిస్తున్న వీరు రూ.200 ఫీజు వసూలు చేస్తున్నారని విచారణలో తేలింది. వారి నుంచి ఇంజెక్షన్లు, బటర్ ఫ్లై నీడిల్స్, గడువు ముగిసిన ట్రామడాల్ ఇంజెక్షన్లు, 30 షెల్ఫ్ సెలైన్ బాటిళ్లు, సర్జికల్ కత్తెరలు, పారాసిటమాల్ పీడియాట్రిక్ సిరప్‌లు, యాంటిబయోటిక్స్, ప్రెగ్నెన్సీ కిట్లు, బీపీ మెషిన్, స్టెతస్కోప్, సెలైన్ ఇన్ఫ్యూజన్ సెట్లు, డిస్పోజబుల్ సిరంజిలను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన నిందితులను, వారి నుంచి స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి విచారణ కోసం ఆయా పోలీస్ స్టేషన్లకు అప్పగించారు.

రెహమత్‌నగర్, జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, బోరబండ తదితర ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలను నిర్వహించి మరికొంత మందిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. సరైన అర్హతలు లేకుండా క్లినిక్‌లు నిర్వహిస్తున్నారు. ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు నిర్వహిస్తూ, రోగులకు ఐవీ సెలైన్లు, ఇంజెక్షన్లు ఇవ్వడమే కాకుండా సర్జికల్ కుట్లు (స్టిచెస్) వేస్తూ ప్రాణాపాయం కలిగిస్తున్నారు. ఈ తనిఖీల్లో జూబ్లీహిల్స్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ సిహెచ్.యాదేందర్, ఎస్ఐలు మహమ్మద్ జావెద్, జి.సందీప్ రెడ్డి, డి.రవి రాజ్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

మోడీని టెర్రరిస్టుతో పోల్చిన మమ్దానీని కలవడానికి ప్రయత్నిస్తారా?

- నిబంధనల ప్రకారమే రేవంత్‌రెడ్డికి అనుమతి ఇవ్వలేదు : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

భారత ప్రధాని మోడీని టెర్రరిస్టుతో పోల్చిన న్యూయార్క్ మేయర్ మమ్దానీ...అలాంటి వ్యక్తిని కలవడానికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తారా? అని కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. నిబంధనల ప్రకారమే కేంద్రం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనకు అనుమతి ఇవ్వలేదని స్పష్టం చేశారు. యూనివర్సిటీలను తీసుకొస్తామంటూ చెప్పే రేవంత్... ముందు తెలంగాణ విద్యా వ్యవస్థ అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. మంగళవారం ఢిల్లీలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. విద్యారంగానికి బడ్జెట్‌లో 15 శాతం నిధులు, విద్యార్థులకు స్కూటీలు, విద్యా భరోసా కార్డులు ఇస్తామంటూ హామీ ఇచ్చారని, వాటి సంగతేంటని ప్రశ్నించారు. ప్రతి మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ ఏమైందని నిలదీశారు. తన అసమర్థత, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, మాటలతో గారడీ చేయడం తప్పితే, ఎక్కడ కూడా నిర్మాణాత్మక నిర్ణయం తీసుకోలేదన్నారు. తన అమెరికా పర్యటనపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అర్థరహితమైనవన్నారు. ముఖ్యమంత్రి, కేంద్రమంత్రి స్థాయి వ్యక్తులు అన్ని అనుమతులు తీసుకున్నాకే విదేశీ పర్యటన ఖరారు చేసుకుంటారని తెలిపారు. 'ఆదరాబాదరాగా లండన్ వెళ్లి.. అక్కడి నుంచి రేవంత్ రెడ్డి అమెరికా వెళ్లాలనుకున్నారు. ఆయన విదేశాలకు వెళ్లిన ముందే సీఎం స్థాయికి తగ్గట్టు విదేశీ పర్యటన లేదు. అందుకే అనుమతులు ఇవ్వలేదని విదేశాంగ శాఖ స్పష్టంగా చెప్పింది. దీనిపై ఆలోచించి నిర్ణయం తీసుకుని, అధికారులతో చర్చించి క్లియరెన్స్ తీసుకోవాల్సి ఉంది. కానీ, రేవంత్ రెడ్డి... తన అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు ఈ నెపాన్ని కేంద్ర ప్రభుత్వంపై నెడుతున్నారు' అని చెప్పారు. అమెరికా పర్యటన విషయంలో ఆయన క్లారిటీ ఇవ్వకుండా ఇలా మాట్లాడటం సరికాదన్నారు. గతంలో తాను కెనడా వెళ్లేందుకు, రష్యా వెళ్లేందుకు కూడా అనుమతులు రాలేదన్నారు. ఇలాగే అనేక కేంద్రమంత్రులకు విదేశీ పర్యటనల విషయంలో అనుమతులను నిరాకరిస్తుంటుందని ఆయన స్పష్టం చేశారు.